

manisakshitelugudaliy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 20, సోమవారం. 05 - 10 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/, సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

ఓటమి భయంతోనే ఉపఎన్నికలను అడ్డుకుంటున్నారు: బీజేపీ ఎంపీ డీకే అరుణ



ఖైరతాబాద్ శాసనసభ ఉపఎన్నికల్లో ఓటమి ఎదురవుతుందనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక జరగకుండా అడ్డుకునేందుకు పిటిషన్లు వేయిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విమర్శించారు.

హైదరాబాద్, అక్టోబర్ 04: ఖైరతాబాద్ శాసనసభ ఉపఎన్నికల్లో ఓటమి ఎదురవుతుందనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక జరగకుండా అడ్డుకునేందుకు పిటిషన్లు వేయిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విమర్శించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడాన్ని ఎంపీ డీకే అరుణ తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో పార్టీ ఫిరాయింపులను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక సిగ్గులేకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుంటోందని మండిపడ్డారు.

వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్ సర్కార్ విఫలం: హరీశ్‌రావు



కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రతి ఏడాది రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు.

సిద్దిపేట జిల్లా, అక్టోబరు 4 కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు (ఝతీఅంష్ట్ర ఝశీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రతి ఏడాది రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేశామని తెలిపారు. తెలంగాణ తురక కాశ సంక్షేమానికి చేయూత కార్యక్రమంలో భాగంగా గజ్వేల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 90 మంది కాశ కార్మికులకు స్టోన్ కటింగ్ మిషన్లను హరీశ్‌రావు ఈరోజు (ఆదివారం) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో మైనారిటీల సంక్షేమానికి కేటాయింపులు, ఖర్చు తగ్గాయని చెప్పుకొచ్చారు.

మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పింది..

మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని.. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని హరీశ్‌రావు అన్నారు. విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందుతున్న స్కాలర్‌షిప్‌లు సకాలంలో ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలలుగా జీతాలు అందడం లేదని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. మల్లన్నసాగర్‌ను కేసీఆర్ అద్భుతంగా నిర్మించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గజ్వేల్

ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారత్ ముందంజలో ఉంది కిషన్‌రెడ్డి



ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారత్ ముందంజలో ఉంది: కిషన్‌రెడ్డి

ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారతదేశం ముందంజలో ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శ్వేత విప్లవంలో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.

మెదక్ జిల్లా, అక్టోబరు 4 : ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారతదేశం ముందంజలో ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి (ఖఅంష్ట్రఅ =వసఎఅ) వ్యాఖ్యానించారు. శ్వేత విప్లవంలో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని బ్రహ్మణపల్లిలో అమూల్ సంస్థకు చెందిన తొలి అత్యాధునిక ప్లాంట్‌కు (సాబర్ డైరీ తెలంగాణ ప్రాజెక్ట్) భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, ?ఎంపీ రఘునందన్ రావు, కంపెనీ చైర్మన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు.

తెలంగాణ నడిబొడ్డున తూప్రాన్‌లో అమూల్

రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు: కవిత

కుప్పంకు నీళ్లిస్తూ పాలమూరు రైతులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపణ

రాష్ట్రంలో కరవు మండలాలను తక్షణమే ప్రకటించాలని ప్రభుత్వానికి డిమాండ్

రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ హామీ ఏమైందని సూటి ప్రశ్న

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్లే రాష్ట్రంలో కరవు పరిస్థితులని విమర్శలు



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కృష్ణా నది జలాలు పొరుగు రాష్ట్రంలోని కుప్పంకు వెళుతున్నాయని, కానీ మన మహబూబ్‌నగర్ రైతులకు మాత్రం చుక్క నీరు అందడం లేదని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లలో ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుపై శ్రద్ధ పెట్టకపోవడం వల్లే రాష్ట్రం నేడు కరవుతో అల్లాడుతోందని విమర్శించారు.ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, ప్రభావిత మండలాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా కరవు మండలాలను ప్రకటించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందన్నారు.“నార్లాపూర్ రిజర్వాయర్‌పై కొంతైనా ఖర్చు చేసి ఉంటే, ఈరోజు దాన్ని నింపుకొని కల్వకుర్తి ఆయకట్టుకైనా నీరందించే అవకాశం ఉండేది. దానివల్ల భూగర్భ జలాలు కూడా పెరిగేవి” అని కవిత అభిప్రాయపడ్డారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ.. పాలమూరు-రంగారెడ్డి వంటి ఎత్తిపోతల పథకాలను నింపకుండా మన నీటిని ఏపీకి తరలిస్తున్నారని ఆరోపించారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కేవలం 6-7 గంటల కోతలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికే కాకుండా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లోనూ తాగునీటి ఎద్దడి మొదలైందని ఆమె

సరిహద్దు చొరబాటుపై భగ్గుమన్న భారత్.. పాక్ దౌత్యవేత్తకు సమన్లు



సరిహద్దు చొరబాట్లపై పాకిస్థాన్ దౌత్యవేత్తకు భారత్ సమన్లు

పంజాబ్ సరిహద్దుల్లో ఇద్దరు చొరబాటుదారులను కాల్చిచంపిన బీఎస్ఎఫ్

పాక్ ఆరోపణలను ఖండించిన భారత్.. నార్కోటిక్స్ ముఠాల పనేనని ఆరోపణ

చనిపోయింది అమాయక పౌరులంటూ భారత దౌత్యవేత్తకు పాక్ నిరసన

ఘటనపై దర్యాప్తు జరపాలని పరస్పరం డిమాండ్ చేసుకుంటున్న ఇరు దేశాలు

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక
05 సోమవారం - అక్టోబర్ 2026

రేవంత్ రెడ్డి మన నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి చంద్రబాబుకు పంపిస్తున్నాడు: కవిత

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ నీళ్లను గిఫ్ట్ ప్యాక్ చేసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పంపిస్తున్నారంటూ తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. కృష్ణా నది జలాలు పొరుగు రాష్ట్రంలోని కుప్పంకు వెళుతున్నాయని, కానీ మన మహబూబ్‌నగర్ రైతులకు మాత్రం చుక్క నీరు అందడం లేదని ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత మూడేళ్లలో ఏ ఒక్క నీటిపారుదల ప్రాజెక్టుపై శ్రద్ధ పెట్టకపోవడం వల్లే రాష్ట్రం నేడు కరవుతో అల్లాడుతోందని విమర్శించారు.ఆదివారం బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయని, ప్రభావిత మండలాలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఆమె డిమాండ్ చేశారు. ఎల్ నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, నివారణ చర్యలు చేపట్టడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో కూడా కరవు మండలాలను ప్రకటించకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని తేటతెల్లం చేస్తోందన్నారు."నార్లాపూర్ రిజర్వాయర్‌పై కొంతైనా ఖర్చు చేసి ఉంటే, ఈరోజు దాన్ని నింపుకొని కల్వకుర్తి ఆయకట్టుకైనా నీరందించే అవకాశం ఉండేది. దానివల్ల భూగర్భ జలాలు కూడా పెరిగేవి" అని కవిత అభిప్రాయపడ్డారు. కృష్ణా, గోదావరి నదుల్లో నీళు అందుబాటులో ఉన్నప్పటికీ.. పాలమూరు-రంగారెడ్డి వంటి ఎత్తిపోతల పథకాలను నింపకుండా మన నీటిని ఏపీకి తరలిస్తున్నారని ఆరోపించారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు కేవలం 6-7 గంటల కోతలతో సరిపెడుతున్నారని మండిపడ్డారు. విద్యుత్ కోతల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికే కాకుండా హైదరాబాద్‌తో పాటు ఇతర ప్రధాన పట్టణాల్లోనూ తాగునీటి ఎద్దడి మొదలైందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కరవుతో నష్టపోతున్న రైతులకు, ప్రజలకు తమ పార్టీ అండగా ఉంటుందని, 60 నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జ్‌లు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని కవిత భరోసా ఇచ్చారు.

ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారత్ ముందంజలో ఉంది: కిషన్‌రెడ్డి

మెదక్ జిల్లా, అక్టోబరు 4 : ప్రపంచంలోనే పాల ఉత్పత్తిలో భారతదేశం ముందంజలో ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి (ఖఅంష్ట్రుఅ =వసనఎ) వ్యాఖ్యానించారు. శ్వేత విప్లవంలో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఈరోజు (ఆదివారం) మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని బ్రహ్మణపల్లిలో అమూల్ సంస్థకు చెందిన తొలి అత్యాధునిక ప్లాంట్‌కు (సాబర్ డైరీ తెలంగాణ ప్రాజెక్ట్) భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, గడ్డం వివేక్ వెంకటస్వామి, ?ఎంపీ రఘునందన్ రావు, కంపెనీ చైర్మన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు.

తెలంగాణ నడిబొడ్డున తూప్రాన్‌లో అమూల్ డెయిరీ ఏర్పాటుకు భూమి పూజ చేశామని కిషన్‌రెడ్డి తెలిపారు. రూ.400 కోట్లతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు. వచ్చే 18 నెలల్లో ఈ ప్లాంట్ నిర్మాణం పూర్తవుతుందని చెప్పుకొచ్చారు. ఈ పరిశ్రమతో స్థానిక యువత, మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించనున్నాయని అన్నారు. తెలంగాణలో ఇలాంటి పరిశ్రమలు రావడం సంతోషకరమైన విషయమని చెప్పారు. గ్రామాల్లో కో ఆపరేటివ్ సొసైటీలో రాజకీయాలు చేరిపోయి నిర్వీర్యం అయ్యాయని తెలిపారు. ఈ సహకార సంఘాలను పునర్నిర్మాణం చేసుకోవాలని సూచించారు. రైతులంతా కలిసి ఓ కో ఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

పాల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలి..

సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మెరుగుపరుస్తోందని కిషన్‌రెడ్డి వివరించారు. కేంద్రప్రభుత్వం కొత్తగా కో ఆపరేటివ్ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిందని వెల్లడించారు. గతంలో ఈ శాఖ లేదని.. దీని ప్రాధాన్యం గుర్తించి అమిత్ షాను మంత్రిగా చేసిందని ప్రస్తావించారు. పాల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని కేంద్రమంత్రి అమిత్ షా అందరూ సీఎంలతో మాట్లాడుతున్నారని తెలిపారు. తెలంగాణలో 1525 కొత్త కో ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

పరిశ్రమలకు పూర్తి సహకారం అందిస్తాం: మంత్రి శ్రీధర్ బాబు

తమ ప్రభుత్వం నుంచి పరిశ్రమలకు పూర్తి సహకారం ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. తెలంగాణలో విజయ డైరీపై పాడి రైతులు ఆధారపడి ఉన్నారని తెలిపారు. అముల్ డైరీకి గొప్ప చరిత్ర ఉందని చెప్పుకొచ్చారు. ఎంపీ రఘునందన్ రావు ప్రతిపాదన పెట్టగానే తాము అమలు చేశామని వివరించారు. రైతులకు మేలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పాడి రైతులకు పాల మద్దతు ధర పెంచామని చెప్పుకొచ్చారు. ఎల్‌నినో ప్రభావంతో రైతులు ఇబ్బంది పడకుండా కొత్త ఆదాయ వనరులు వెతుక్కోవాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు.

వెయ్యిరోజులు దాటినా 6 గ్యారెంటీల అమల్లో రేవంత్ సర్కార్ విఫలం: హరీశ్‌రావు

సిద్దిపేట జిల్లా, అక్టోబరు 4 కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు (ఝుతీఅంష్ట్ర ఝుశీ) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలకు ప్రతి ఏడాది రూ.4 వేల కోట్ల బడ్జెట్ ఇస్తామన్న కాంగ్రెస్ హామీ ఏమైందని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు రూ.1,800 కోట్ల వరకు ఖర్చు చేశామని తెలిపారు. తెలంగాణ తురక కాశ సంక్షేమానికి చేయూత కార్యక్రమంలో భాగంగా గజ్వేల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 90 మంది కాశ కార్మికులకు స్టోన్ కటింగ్ మిషన్లను హరీశ్‌రావు ఈరోజు (ఆదివారం) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో మైనారిటీల సంక్షేమానికి కేటాయింపులు, ఖర్చు తగ్గాయని చెప్పుకొచ్చారు.

మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పింది..

మైనారిటీ గురుకులాల నిర్వహణ గాడితప్పిందని.. విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని హరీశ్‌రావు అన్నారు. విదేశీ విద్య కోసం మైనారిటీ విద్యార్థులకు అందుతున్న స్కాలర్‌షిప్‌లు సకాలంలో ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు. మైనారిటీ కార్పొరేషన్ ఉద్యోగులకు నెలలుగా జీతాలు అందడం లేదని చెప్పారు. ఉర్దూ అకాడమీ ఉద్యోగులకు ఏడాదిగా జీతాలు ఇవ్వడం లేదన్నారు. మల్లన్నసాగర్‌ను కేసీఆర్ అద్భుతంగా నిర్మించారని తెలిపారు. కేసీఆర్ పాలనలో గజ్వేల్ రూపురేఖలు మారిపోయాయని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌తో గజ్వేల్‌కు సాగునీరు అందించే ప్రయత్నం చేశామని వెల్లడించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు విడుదల చేస్తే మల్లన్నసాగర్‌కు నీరు వస్తుందని వివరించారు. కన్నెపల్లి నుంచి నీళ్లు విడుదల చేయకపోవడంతో మల్లన్నసాగర్‌కు నీరందడం లేదని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం కూలిపోయిందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. మల్లన్నసాగర్ పనుల్లో ఇంకా 5 శాతం వరకు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. కోర్టు కేసులను పరిష్కరించి మిగిలిన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. మల్లన్నసాగర్ నీటిని హైదరాబాద్‌కు తరలించేందుకు భారీ పైపులైన్లు వేశారని చెప్పారు. మల్లన్నసాగర్ నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

కల్యాణలక్ష్మి బకాయిలను చెల్లించాలి..

వారికి ప్రభుత్వం న్యాయం చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. నిర్వాసితులకు కేసీఆర్ హయాంలో ఇళ్లు, మౌలిక వసతులు కల్పించామని ప్రస్తావించారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు ఏమైందని ప్రశ్నల వర్షం కురిపించారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామన్నారని, వెయ్యి రోజులు దాటినా ఎందుకు అమలు చేయట్లేదని నిలదీశారు. కల్యాణలక్ష్మి పథకాన్ని ఎన్నికల హామీ లేకపోయినా కేసీఆర్ ప్రారంభించారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో 2.50 లక్షల మంది ఆడపిల్లల పెళ్లిళ్లకు ప్రతి ఏడాది రూ.2,600 కోట్లు ఖర్చు చేశామని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి చెక్కుల కోసం రాష్ట్రంలో 2 లక్షల మంది ఎదురుచూస్తున్నారని అన్నారు. పెళ్లిళ్లు చేసుకున్న పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి సాయం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కల్యాణలక్ష్మి బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని పట్టుబట్టారు.

కాంగ్రెస్ పాలనలో గజ్వేల్‌లో అభివృద్ధి మందగించింది..

ైతులకు నాణ్యమైన విద్యుత్ అందక పంటలు ఎండిపోతున్నాయని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతినడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో గజ్వేల్‌లో రోడ్లు, డ్రైనేజీ, ఆస్పత్రులు, కళాశాలలు, పాఠశాలల్లో అభివృద్ధి జరిగిందని చెప్పుకొచ్చారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో గజ్వేల్‌లో అభివృద్ధి మందగించిందని అన్నారు. గజ్వేల్‌లో కొత్త అభివృద్ధి పనుల కంటే 'ఇళ్లు, దుకాణాలు అద్దెకు' బోర్డులే కనిపిస్తున్నాయని తెలిపారు. గజ్వేల్ ప్రజలు ఎవరు ఏం చేశారో గమనిస్తున్నారన్నారు. పనులు చేసిన వారినే ప్రజలు గుర్తిస్తారని.. మాటలు చెబితే ప్రయోజనం లేదని చెప్పారు. కళ్ల ముందు కనిపించే అభివృద్ధినే ప్రజలు ఆదరిస్తారని అన్నారు. గజ్వేల్ అభివృద్ధికి కేసీఆర్ చేసిన కృషిని ప్రజలు గుర్తుంచుకుంటారని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఓటమి భయంతోనే ఉపఎన్నికలను అడ్డుకుంటున్నారు: బీజేపీ ఎంపీ డీకే అరుణ

ఖైరతాబాద్ శాసనసభ ఉపఎన్నికల్లో ఓటమి ఎదురవుతుందనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక జరగకుండా అడ్డుకునేందుకు పిటిషన్లు వేయిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విమర్శించారు.హైదరాబాద్, అక్టోబర్ 04: ఖైరతాబాద్ శాసనసభ ఉపఎన్నికల్లో ఓటమి ఎదురవుతుందనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నిక జరగకుండా అడ్డుకునేందుకు పిటిషన్లు వేయిస్తోందని బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విమర్శించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకోవడాన్ని ఎంపీ డీకే అరుణ తీవ్రంగా తప్పుపట్టారు. గతంలో పార్టీ ఫిరాయింపులను తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక సిగ్గులేకుండా ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకుంటోందని మండిపడ్డారు. ప్రస్తుతం ఆ ఎమ్మెల్యేలు తాము ఏ పార్టీలో ఉన్నామో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో అద్భుత పాలన అందిస్తున్నామని, ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు.. మళ్లీ ప్రజల్లోకి వెళ్లేందుకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. పాలనపై నమ్మకముంటే, ఫిరాయింపు ఎమ్మెల్యేలతో వెంటనే రాజీనామా చేయించి ఉపఎన్నికల్లో పోటీకి నిలబెట్టాలని సవాల్ విసిరారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలూ లోపాయికారీ ఒప్పందంతో పనిచేస్తూ రాష్ట్రాన్ని తీవ్రంగా అప్పులపాలు చేశాయని, అభివృద్ధిని కుంటుపరిచాయని డీకే అరుణ ఆరోపించారు. గతంలో ఖైరతాబాద్ సీటును బీజేపీ గెలుచుకుందని, రాబోయే రోజుల్లోనూ అక్కడ కమలం జెండానే ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉన్నా.. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సమకూరుస్తోందని స్పష్టం చేశారు.

సరిహద్దు చొరబాటుపై భగ్గుమన్న భారత్.. పాక్ దౌత్యవేత్తకు సమన్లు

సరిహద్దు చొరబాట్లపై పాకిస్థాన్ దౌత్యవేత్తకు భారత్ సమన్లు పంజాబ్ సరిహద్దుల్లో ఇద్దరు చొరబాటుదారులను కాల్చిచంపిన బీఎస్ఎఫ్ పాక్ ఆరోపణలను ఖండించిన భారత్.. నార్కోటిక్స్ ముఠాల పనేనని ఆరోపణ చనిపోయింది అమాయక పౌరులంటూ భారత దౌత్యవేత్తకు పాక్ నిరసన ఘటనపై దర్యాప్తు జరపాలని పరస్పరం డిమాండ్ చేసుకుంటున్న ఇరు దేశాలుసరిహద్దుల గుండా అక్రమ చొరబాట్లను పాకిస్థాన్ ప్రోత్సహిస్తోందంటూ భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశంపై గట్టి నిరసన తెలిపేందుకు, నిన్న ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ తాత్కాలిక దౌత్య అధికారికి సమన్లు జారీ చేసింది. పంజాబ్ సరిహద్దుల్లో జరిగిన ఘటనపై పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను పూర్తిగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేసింది.విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 2వ తేదీన పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ సెక్టార్ వద్ద అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఈ ఘటన చోటుచేసుకుంది. పాకిస్థాన్ వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు భారత భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించారు. వెనక్కి వెళ్లిపోవాలని సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వారు పట్టించుకోలేదు. పైగా సరిహద్దు కంచె వైపు దూసుకెళ్తుండటంతో వారిని భద్రతకు ముప్పుగా భావించిన బీఎస్ఎఫ్ బలగాలు కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ కాల్పుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు.ఈ ఘటనపై పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవి, దురుద్దేశంతో కూడినవని భారత్ కొట్టిపారేసింది. పాకిస్థాన్ నుంచి పనిచేస్తున్న సాయుధ నార్కోటిక్స్ సిండికేట్ల కార్యకలాపాల్లో భాగంగానే ఈ చొరబాట్లు జరుగుతున్నాయని ఆరోపించింది. ఇలాంటి కార్యకలాపాలపై, అలాగే దీని వెనుక పాకిస్థాన్ సరిహద్దు దళాల ప్రమేయం ఉందన్న ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరపాలని ఇస్లామాబాద్‌ను భారత్ డిమాండ్ చేసింది. సరిదిద్దుబాటు చర్యలు తీసుకోవాలని, అంతర్జాతీయ సరిహద్దు పవిత్రతను గౌరవించాలని హితవు పలికింది.మరోవైపు, ఈ ఘటనపై పాకిస్థాన్ కూడా తీవ్రంగానే స్పందించింది. ఇస్లామాబాద్‌లోని భారత అగ్రశ్రేణి దౌత్యవేత్తను పిలిపించి నిరసన తెలియజేసింది. బీఎస్ఎఫ్ కాల్పుల్లో మరణించిన ఇద్దరూ నిరాయుధులైన అమాయక పౌరులని ఆరోపించింది. ఈ ఘటనపై తక్షణమే దర్యాప్తు జరపాలని డిమాండ్ చేసింది. ఈ విధంగా ఒకే ఘటనపై ఇరు దేశాలు భిన్న వాదనలు వినిపిస్తూ, దౌత్యపరమైన నిరసనలు తెలుపుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

నూతన పాక్స్ చైర్మన్లకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శుభాకాంక్షలు..

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 5:

జగిత్యాల పాక్స్ చైర్మన్‌గా కొలుగూరి దామోదర్ రావు, అల్లిపూర్ పాక్స్ చైర్మన్‌గా తంగెళ్ల రమేష్, ఇటిక్యాల పాక్స్ చైర్మన్‌గా మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్. నూతనంగా నియమితులయ్యారు.ఈ సందర్భంగా తమ నియామకానికి కృషి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ నూతనంగా నియమితులైన పాక్స్ చైర్మన్లకు శుభాకాంక్షలు తెలియజేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం పాక్స్‌ల ద్వారా మరింత మెరుగైన సేవలు అందిస్తూ, రైతులకు ఎల్లప్పుడూ అండగా నిలవాలని ఆకాంక్షించారు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారుఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







చందమామపై కరెంటు కోసం అణుశక్తి.. అగ్రదేశాల భారీ ప్లాన్!

చంద్రుడిపై శాశ్వత స్థావరాలు ఏర్పాటు చేసేందుకు అగ్రరాజ్యాలు సిద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా అమెరికా, చైనా, రష్యా ఇప్పుడు చంద్రుడిపై అణు రియాక్టర్ల ఏర్పాటుపై దృష్టి పెట్టాయి. భవిష్యత్తులో చంద్రుడిపై ఎక్కువ కాలం మనుషులు ఉండాలన్నా, అక్కడి వనరులను అన్వేషించాలన్నా విద్యుత్ కీలకం. అందుకే ఈ మూడు దేశాలు అణుశక్తిని ప్రత్యామ్నాయంగా చూస్తున్నాయి.

ఓ చిన్న అణు రియాక్టర్ తయారీకి కంపెనీల నుంచి ఆగస్టులో నాసా ప్రతిపాదనలు కోరినట్లు 'ది న్యూయార్క్ టైమ్స్' వెల్లడించింది. చంద్రుడి దక్షిణ ధ్రువం సమీపంలో పనిచేసేలా దీన్ని రూపొందించనున్నారు. 2030 డిసెంబరు నాటికి ప్రయోగానికి సిద్ధం చేయాలన్నది లక్ష్యం. ఈ రియాక్టర్ 20 కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూ ఐదేళ్ల పాటు మానవ జోక్యం లేకుండా పనిచేసేలా రూపొందించాలని భావిస్తున్నారు.

చైనా కూడా చంద్రుడిపై అణుశక్తిని ఉపయోగించే ప్రణాళికలతో ముందుకెళ్తోంది. చైనాతో కలిసి రష్యా 'సెలీనా' పేరుతో రియాక్టర్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు సమాచారం. 2036 నాటికి దీన్ని సిద్ధం చేయాలని రష్యా లక్ష్యంగా పెట్టుకుంది. ఇది 10 కిలోవాట్ల వరకు విద్యుత్ అందిస్తూ పదేళ్ల పాటు సొంతంగా పనిచేసేలా రూపొందించనున్నారు.ఎందుకంటే.. చంద్రుడిపై రాత్రి ఎక్కువ!

చంద్రుడిపై ఒక రాత్రి రెండు వారాలకు పైగా ఉంటుంది. దీంతో సౌర విద్యుత్‌పై పూర్తిగా ఆధారపడటం కష్టం. ప్రారంభ దశలో అమెరికా, చైనా సౌర విద్యుత్, రేడియోఐసోటోప్ వ్యవస్థలను ఉపయోగించాలనుకుంటున్నాయి. అయితే పెద్ద స్థావరాలు ఏర్పడితే ఎక్కువ విద్యుత్ అవసరమవుతుంది. అక్కడే అణు రియాక్టర్లు కీలకంగా మారనున్నాయి.భద్రతపైనే అసలు సవాల్..

చంద్రుడిపై అణు రియాక్టర్ ఏర్పాటు అంత సులభం కాదు. రాకెట్ ప్రయోగం విఫలమైతే అణు పదార్థాల విషయంలో ప్రమాదం తలెత్తే అవకాశం ఉంది. చంద్రుడిపై రియాక్టర్‌ను భద్రపరచడం, నిర్వహించడం కూడా కష్టమే. వ్యోమగాములు, పరికరాల భద్రత కోసం రియాక్టర్ చుట్టూ కొన్ని ప్రాంతాలను పరిమితం చేయాల్సి రావచ్చని నిపుణులు చెబుతున్నారు. అమెరికా, రష్యా మాత్రం ప్రయోగ సమయంలో రియాక్టర్లను క్రియాశీలం చేయకుండా తీసుకెళ్లాలని భావిస్తున్నాయి.చంద్రుడిపై ఎవరిది హక్కు?

ఈ పోటీ మరో కీలక ప్రశ్నను కూడా తెరపైకి తెచ్చింది. 1967లో కుదిరిన ఔటర్ స్పేస్ ట్రీటీ ప్రకారం ఏ దేశమూ చంద్రుడిని తన భూభాగంగా ప్రకటించుకోకూడదు. అయితే భవిష్యత్తులో స్థావరాల చుట్టూ ఇతర దేశాల ప్రవేశాన్ని పరిమితం చేయవచ్చా? చంద్రుడి నుంచి తీసే వనరులపై హక్కులు ఎవరికి ఉంటాయి? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాంకేతిక, భద్రతా సవాళ్ల కారణంగా మూడు దేశాల ప్రస్తుత గడువులు మారే అవకాశం కూడా ఉంది.



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

జాతి మరువలేని మహానేత రత్నాకర్ రావు

ప్రజాసేవకే ఆయన జీవితం అంకితం...
ప్రజల కోసం అనునిత్యం తపించే గొప్ప వ్యక్తి రత్నాకర్ రావు.....

కోరుట్ల (మణి సాక్షి) న్యూస్ ఆర్సి ఇంచార్జ్ అక్టోబర్ 5:





తెలుగుజాతి జాతి మరువలేని మహానేత రత్నాకర్ రావు అని ప్రజాసేవకే ఆయన జీవితం అంకితం చేశారని ప్రజల కోసం అనునిత్యం తపించే గొప్ప వ్యక్తి రత్నాకర్ రావు అని కొనియాడారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 99 వ జయంతిని పురస్కరించుకొని కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద గల జువ్వాడి రత్నాకర్ రావు కాశ్య విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్యతో కలిసి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ రత్నాకరరావు నిస్వార్థ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనమని పూర్వబుగ్గారం నియోజకవర్గ అభివృద్ధిలో జువ్వాడి రత్నాకర్ రావు పాత్ర మరువలేనిదని ఎన్ని తరాలు మారినా వారి సేవలు చిరస్మరణీయమన్నారు తన రాజకీయ ప్రస్తానాన్ని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గా ప్రారంభించి పంచాయతీ సమితి ప్రెసిడెంట్గా సేవలందిస్తూ స్థానిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు ఆ తర్వాత మెట్ పల్లి శాసనసభ నియోజకవర్గం నుంచి 1989, 99 2004 ఎన్నికల్లో వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసుకున్నారు 2004లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో దేవాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన జువ్వాడి రత్నాకరావు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రముఖ పుణ్యక్షేత్రాల సమగ్ర అభివృద్ధికి పూజారుల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించి విశేష కృషి చేశారన్నారు ఆయన దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ధూప దీప నైవేద్య పథకాన్ని ప్రవేశపెట్టి అర్చకుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు కోరుట్ల పట్టణంలో గతంలో ఎవ్వరూ చేయని అభివృద్ధి ఆయన చేశారని క్రమశిక్షణ నిబద్ధతకు మారుపేరు జువ్వాడి రత్నాకర్ రావు అన్నారు కోరుట్ల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది అంటే అది కేవలం జువ్వాడి రత్నాకర్ రావు కృషి వల్లనే జరిగిందని పట్టణ ఆటో శివారు నా వెటర్నరీ కాలేజ్ ఇటు చివరన పాలిటెక్నిక్ కళాశాల ను ఏర్పాటు చేసి కోరుట్ల పట్టణ రూపురేఖలను మార్చిన ఘనత స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావుకి దక్కుతోందన్నారు కోరుట్ల నియోజకవర్గంలో గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మంత్రి రత్నాకర్ రావు చొరవతో పట్టణంలో సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని గత ప్రభుత్వం కేవలం 80 ఇండ్లను మాత్రమే అది కూడా వారికి అనుకూలంగా ఉన్న కార్యకర్తలకే కేటాయించింది అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు కోరుట్ల నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు పత్రాలను ఇప్పటివరకు అందజేయడం జరిగిందని అలాగే అర్హులైన ప్రతి ఒక్కరి సొంతింటి కల సహకారం చేసే విధంగా ఇందిరమ్మ ప్రొసిడింగ్ పత్రాలు అందజేస్తామని తెలిపారు గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఒక్క నూతన రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా దేశంలో ఎక్కడా లేనివిధంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు అనంతరం ఆయన స్మారకార్థం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని జువ్వాడి బ్రదర్స్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్యతో కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పాషా కు బాల్య స్నేహితుల సన్మానం....

మెట్ పల్లి (మణి సాక్షి): అక్టోబర్ 05

:మెట్ పల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ఇటీవల కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన శుభ సందర్భంగా మహమ్మద్ ఖుతుబోద్దీన్ పాషా ను తన బాల్య స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఆదివారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ సన్మాన కార్యక్రమం నిర్వహించి పాషా ను పూలమాలలతో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాషా మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పార్టీతో పాటు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు చిన్ననాటి స్నేహితుడు ఉన్నత పదవులు చేపట్టడం పట్ల సంబరాలు చేసుకున్నారు వారు ప్రత్యేకంగా బాల్య మిత్రునికి సహకరించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ రిజ్వాన్ హుస్సేన్ అబ్దుల్ అలీమ్ పాషా షేక్ సాదక్ హుస్సేన్ మహమ్మద్ యూనుస్ షేక్ సాజిద్ పాషా మహమ్మద్ ముస్తాక్ షేక్ రఫీ ఉల్లా షేక్ హాజీ మహమ్మద్ లతీఫ్ మహమ్మద్ అసద్ మహమ్మద్ షఫీ మహమ్మద్ ఖుదూస్ తదితరులు పాల్గొన్నారు



ముఫ్తీ అబ్దుల్ మోయిజ్ షాంజీ సన్మానం....

మెట్ పల్లి (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 05:

ఎల్.ఎల్.బి సీటు సాధించిన ముఫ్తీ అబ్దుల్ మోయిజ్ షాంజీ సాహబ్‌ను సన్మానించడం మాకు ఎంతో గౌరవప్రదమైన విషయం. అల్లాహ్ ఆయనకు విజయ మార్గాలను సుగమం చేయాలి, ప్రయోజనకరమైన జ్ఞానాన్ని వృద్ధి చేయాలి, అలాగే ఆయనను జ్ఞానం (ఇల్మ్), న్యాయం (అద్ల్) వివేకం (హిక్మత్) కలిగిన వ్యక్తిగా తీర్చిదిద్దాలి. ఆయనను ఉమ్మత్‌కు (ముస్లిం సమాజానికి) న్యాయం ప్రయోజనం చేకూర్చే వ్యక్తిగా చేయాలి. అల్లాహ్ ఆయనకు ఇహలోక పరలోక విజయాలను సాధించాలని కోరుకుంటూ
హృదయపూర్వక అభినందనలు తెలిపిన ప్రార్థనలతో,ముఫ్తీ అల్మాస్ హాఫిజ్ ఉమర్ ఫారూఖ్ షేక్ సాలిక్ షేక్ తహా మహమ్మద్ మాజిద్. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



అమారత్-ఎ-మిల్లత్-ఎ-ఇస్లామియా ఎన్నికలకు సర్వం సిద్ధం

జగిత్యాలలో 25 మస్జీదుల్లో పోలింగ్.. టిఆర్ నగర్‌లోని 3 మస్జీదులు మినహాయింపు
అర్హులైన ముస్లిం పురుషులు ఓటుహక్కు వినియోగించుకోవాలి
ఎన్నికలకు మెట్పల్లి, హుజూరాబాద్, సిద్దిపేట, రాయికల్, ధర్మపురి తదితర ప్రాంతాల నుంచి పరిశీలకులు....

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 5:



అమారత్-ఎ-మిల్లత్-ఎ-ఇస్లామియా సంస్థ జగిత్యాల అధ్యక్ష పదవికినిర్వహించనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల కమిషనర్ ఇంజినీర్ మసియుద్దీన్ అఫ్సర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మసియుద్దీన్ అఫ్సర్ మాట్లాడుతూ
అక్టోబర్ 9న శుక్రవారం నమాజ్ అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు జగిత్యాల పట్టణంలోని 25 మసీదుల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు
టిఆర్ నగర్‌లోని మూడు మస్జీదులను పోలింగ్ కేంద్రాల జాబితా నుంచి మినహాయించినట్లు పేర్కొన్నారు.
అలాగే 1989 నాటి రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రక్రియను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ బాధ్యతలను చేపట్టిన నేపథ్యంలో ముహమ్మద్ మూర్తుజా అలీ జావేద్‌ను అదనపు ఎన్నికల కమిషనర్‌గా, ముహమ్మద్ మక్బూల్, సయ్యద్ గౌస్ షమ్ము, అడ్వకేట్ ముహమ్మద్ ఫజ్లుద్దీన్‌ను సహాయ ఎన్నికల కమిషనర్లుగా నియమించినట్లు వెల్లడించారు.2026 సెప్టెంబర్ 4న అప్పటి ఎన్నికల కమిషనర్ మహమ్మద్ ఇమ్రాన్ అడ్వకేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో పోలైన ఓట్లు, లెక్కించిన ఓట్ల మధ్య 11 ఓట్ల తేడా వచ్చినట్లు మసియుద్దీన్ అఫ్సర్ తెలిపారు. పలుమార్లు రీకౌంటింగ్ చేసినప్పటికీ ఓట్ల తేడా కొనసాగడంతో ఆ ఎన్నికల ప్రక్రియపై నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.
ప్రస్తుత ఎన్నికలను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తారని పేర్కొన్నారు.
రాజ్యాంగ నిబంధనల ప్రకారం పట్టణానికి చెందిన అర్హత కలిగిన వయోజన ముస్లిం పురుషులు తమ గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రానికి హాజరై ఓటుహక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నమాజ్ అనంతరం మధ్యాహ్నం 1.30 గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఓటర్లు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తమ ఓటుహక్కును శాంతియుతంగా వినియోగించుకోవాలని కోరారు.ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు మెట్ పల్లి హుజూరాబాద్, సిద్దిపేట, రాయికల్, ధర్మపురి తదితర ప్రాంతాలకు చెందిన ముస్లిం సంఘాల అధ్యక్షులను పరిశీలకులుగా ఆహ్వానించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా జరిగేలా పరిశీలకులు తమ బాధ్యతలను నిర్వర్తిస్తారని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మహ్మద్ మక్బూల్, డాక్టర్ సయ్యద్ గౌస్ శమ్ము లు పాల్గొన్నారు.

మాలలకు న్యాయం జరిగే విధంగా రోస్టర్ లో క్రమ సంఖ్యను మార్చాలని ప్రభుత్వానికి డిమాండ్...

నారాయణపేట జిల్లా మాగనూర్ (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 5:

హైదరాబాద్ బయలుదేరిన మాలలు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహిస్తున్న రోస్టర్ సవరణ సాధన కోసం జరుగుతున్న సభకు మాలలు ఆదివారం బయలుదేరారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బయలుదేరారు. మాల సంఘాల నేతలు మాట్లాడుతూ రోస్టర్ విధానంలో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రభుత్వం పరిశీలించి మాలలకు న్యాయం జరిగే విధంగా రోస్టర్ లో క్రమ సంఖ్యను మార్చాలని కోరారు. లేనిపక్షంలో త్వరలో జరిగే పట్టభద్రుల ఎన్నికలలో మాల విద్యార్థుల సత్తా చూపించి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామన్నారు.



ఆటో డ్రైవర్లకు నెలకు రూ.1000 పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలి

సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి లేఖ...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 05 :



రాష్ట్రంలోని ఆటో రిక్షా డ్రైవర్లకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన నెలకు రూ.1000 పెన్షన్ హామీని వెంటనే అమలు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కోరారు.ఈ మేరకు ఆదివారం ముఖ్యమంత్రికి ఆయన లేఖ రాశారు. లేఖలో జీవన్ రెడ్డి పేర్కొంటూ... రాష్ట్రంలో సుమారు 20 లక్షలకు పైగా నిరుద్యోగ యువత ఆటో రిక్షా డ్రైవర్లుగా ఉపాధి పొందుతున్నారని, కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల ప్రణాళికలో ఆటో డ్రైవర్లకు ప్రతి నెలా రూ.1000 పెన్షన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు.ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడిచినా ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏ ఒక్క ఆటో డ్రైవర్ కు కూడా పెన్షన్ పథకం అమలు చేయలేదని, ఇది సరికాదని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం బకాయి పెన్షన్ తో కలిపి రూ.3000 చెల్లించి, ఇకపై ప్రతి నెలా క్రమం తప్పకుండా రూ.1000 పెన్షన్ అమలు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. లేఖ ప్రతులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లకు కూడా పంపినట్లు జీవన్ రెడ్డి తెలిపారు.

సర్పంచ్ ల మండల ఫోరం అధ్యక్షులు ముద్ది రాములు గుండెపోటుతో మృతి...

నారాయణపేట/మాగనూరు(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 5:



మాగనూరు మండల కేంద్రంలోని కోల్పూర్ గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ముద్ది రాములు ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. మాగనూరు మండల సర్పంచ్ అధ్యక్షులుగా తెలంగాణ ఉద్యమంలో ముందుండి నడిపించిన నాయకుడు ఆయన మృతి చెందాడని వార్త తెలుసుకున్న మాగనూరు మండల ప్రజలు నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

గిరిజన సర్పంచుల ఫోరం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక...

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 5:

జగిత్యాల జిల్లా గిరిజన సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఫోరం జిల్లా అధ్యక్షుడిగా గుగులావత్ రాజేందర్ ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుగులోత్ వినోద్ నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్య తిరుపతి నాయక్, ప్రధాన కార్యదర్శులుగా భానోత్ రమేష్ నాయక్, పరచ శంకర్ ఎంపికయ్యారు.
కార్యదర్శులుగా మాలోత్ తిరుపతి, బోడ సాగర్, కోశాధికారిగా రామ్ చందర్, సుధాకర్ బాధ్యతలు స్వీకరించనున్నారు. కార్యవర్గ సభ్యులుగా గణేష్ నాయక్, అపోవత్ రాజు, సురేందర్ నాయక్ ఎంపికయ్యారు.
ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన సర్పంచుల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, గిరిజన గ్రామాల సమస్యల పరిష్కారం, సర్పంచుల హక్కులు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.





మృతుల కుటుంబాలను పరామర్శించిన అడువాల జ్యోతి లక్ష్మణ్....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్అక్టోబర్ 5:

జగిత్యాల పట్టణంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.రవీంద్రనాథ్ ఠాగూర్ నగర్‌కు చెందిన కొలగాని రాజు, కృష్ణ నగర్‌కు చెందిన తాటికొండ కిరణ్ కుమార్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను జ్యోతి లక్ష్మణ్ పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, మృతుల ఆత్మకు శాంతి చేకూరాలనిప్రార్థించారు.
వారి వెంట కో ఆప్షన్ వీరబత్తిని పద్మజ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం, షేర్ మోహన్, ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.







ఘనంగా జువ్వాడి రత్నాకర్ రావు జయంతోత్సవాలు - పాల్గొని నివాళులర్పించిన డా. పేట భాస్కర్

నియోజకవర్గ నలుమూలల నుండి విచ్చేసిన జువ్వాడి అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు....

కోరుట్ల, ఆర్సి ఇంచార్జ్ (మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 5:

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, దివంగత నేత జువ్వాడి రత్నాకర్ రావు జయంతోత్సవాల సందర్భంగా తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా దండోర దినపత్రిక ఎడిటర్ డా. పేట భాస్కర్ కోరుట్ల పట్టణంలోని జువ్వాడి విగ్రహానికి తన తనయుడు జువ్వాడి కృష్ణారావుతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ జయంతోత్సవాల కార్యక్రమంలో జువ్వాడి తనయులు తెలంగాణ వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, పిసిసి సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణరావు, డిసిసి జిల్లా అధ్యక్షుడు నందయ్య, కోరుట్ల పట్టణ, మండల అధ్యక్షులు తిరుమల గంగాధర్, అంజిరెడ్డి లతో కలిసి జయంతోత్సవాలలో పాల్గొన్న పేట భాస్కర్ మరియు నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డా. పేట భాస్కర్ మాట్లాడుతూ.. జువ్వాడి రత్నాకర్ రావు ప్రజా జీవితంలో అందించిన సేవలను స్మరించుకున్నారు. ప్రజలతో మమేకమై పనిచేసిన ఆయన రాజకీయ, సామాజిక ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. రత్నాకర్ రావు ఆశయాలు, ప్రజా సేవా స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని డా. పేట భాస్కర్ పేర్కొన్నారు



శాంతిభద్రతలకే ప్రథమ ప్రాధాన్యత

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం
బుగ్గారం నూతన ఎస్సైగా ఎస్. శ్రీకాంత్ బాధ్యతల స్వీకరణ...

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ అక్టోబర్ 5:

బుగ్గారం పోలీస్ స్టేషన్ నూతన సబ్-ఇన్స్పెక్టర్ గా ఎస్. శ్రీకాంత్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా విధులు నిర్వహించిన సతీష్ నిర్మల్ జిల్లాకు బదిలీ కావడంతో, గతంలో డీఎస్పీ, జగిత్యాల ఎస్బీలో సమర్థవంతంగా విధులు నిర్వహించిన శ్రీకాంత్ ను నిర్మల్ జిల్లాకు బదిలీ చేయగా, ఆ ఉత్తర్వులను రద్దు చేసి జగిత్యాల జిల్లా బుగ్గారం ఎస్సైగా నియమించారు.బాధ్యతల స్వీకరణ అనంతరం ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటుందని, ఎలాంటి సమస్య ఉన్నా బాధితులు నేరుగా తనను కలవవచ్చని భరోసా ఇచ్చారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పాటుపడుతానని, రౌడీయిజం, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానని ఎస్సై శ్రీకాంత్ హెచ్చరించారు.యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు.
ఇలాంటి వాటిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. మహిళల సమస్యల పట్ల ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, మహిళలపై వేధింపులను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారంలో, నేరాల నియంత్రణలో ప్రజలు పోలీసులకు సహకారం అందించాలని, పోలీస్ శాఖతో ప్రజలు సహకరించి ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు కృషి చేయాలని ఎస్సై కోరారు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఎస్. శ్రీకాంత్ కు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, ప్రజలు , అభినందనలు తెలిపారు.



ఖర్గే వ్యాఖ్యలు హాస్యాస్పదం..

- ఈవీఎం లను అనుమానిస్తే కాంగ్రెస్ ను అనుమానించినట్టే..
- బిజెపి నాయకులు పుప్పాల శ్రీనివాస్, మర్రిపెల్లి సత్యమ్..

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈవీఎం యంత్రాలను ఇకపై ఉపయోగించడానికి అనుమతించకూడదని ప్రజలవిశ్వాసం,విశ్వసనీయతను మళ్లీ పునరుద్ధరించాలంటే బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగే ఓటింగ్ విధానానికి తిరిగి వెళ్లాలని ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి సర్ జిల్లా కన్వీనర్ పుప్పాల శ్రీనివాస్ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ లు విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1982లో ప్రధానమంత్రి గా ఇందిరాగాంధీ ఉన్న సమయంలో కేరళలోని పర్వూర్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో 50 పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలను ప్రయోగాత్మకంగా వినియోగించారని 1983లో చట్టపరమైన అనుమతి కావాలని సుప్రీంకోర్టు ఆదేశించడంతో ఆపేశారని 1988లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో ప్రజా ప్రాతినిధ్య చట్టం 61ఆ లో చేర్చి చట్టబద్ధత కల్పించి 2004లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ఈవీఎంలను అమలు చేశారని అన్నారు .2004 నుండి 2014 వరకు కేంద్రంలో కాంగ్రెస్ కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉందని అప్పుడు జరగని ఈవీఎంల ట్యాంపరింగ్ 2014 నుండి మాత్రమే జరిగిందా మల్లికార్జున ఖర్గే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈవీఎంలను అనుమానించడం కాంగ్రెస్ పార్టీ స్వయంకృతాపరాధం లాంటిదేనని అన్నారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటింగ్ విధానం మొదలైనప్పటి నుండి 2004 వరకు బ్యాలెట్ పద్ధతిలోనే ఎన్నికలు జరిగాయని అలాంటప్పుడు 1967 నుండి నేటి వరకు తమిళనాడులో, 1977 నుండి పశ్చిమబెంగాల్లో, 1984 నుండి సిక్కిం లో, 1989 నుండి ఉత్తరప్రదేశ్లో, 1990 నుండి బీహార్ లో, 1995 నుండి గుజరాత్లో, 2000 సంవత్సరం నుండి ఒడిశాలో కాంగ్రెస్ పార్టీ ఎందుకు గెలవలేకపోయిందో మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, నాలుగు చోట్ల ఓటర్ గా నమోదైన ప్రకాష్ రాజ్ లాంటి కుహనా మేధావులు సమాధానం చెప్పాలని అన్నారు.ప్రస్తుతం ఎన్నికల ప్రధాన కమిషనర్ గా కొనసాగుతున్న జ్ఞానేష్ కుమార్ 2024 లో జరిగిన పార్లమెంటు ఎన్నికల తర్వాత ఏడాదికి 2025లో ముఖ్య ఎన్నికల అధికారిగా నియమితులయ్యారని అలాంటప్పుడు జ్ఞానేష్ కుమార్ ఎందుకు రాజీనామా చేయాలని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఎదుర్కొంటున్న వరుస ఎన్నికల వైఫల్యాలను జీర్ణించుకోలేక నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎస్ఐఆర్ లో జరుగుతున్న ప్రక్షాళనలో ఏ ఒక్క ఓటరు తన ఓటును కోల్పోయానని దేశవ్యాప్తంగా ఎక్కడ కూడా ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్న విషయం కాంగ్రెస్ నాయకులు గుర్తెరగాలని అన్నారు. అసలైన ఓటు చోరీ, నామ్ చోరీ ,కుర్చీచోరికి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని 1947లో నెహ్రూ తొలి ప్రధాని కాకముందు రాజ్యాంగ పరిషత్ ద్వారా మాత్రమే ఎన్నుకోబడ్డారని భారత రాజ్యాంగ పరిషత్ లోని 15 ఓట్లకు రెండు ఓట్లు గైర్హాజరు కాగా 12 ఓట్లు సర్దార్ పటేల్ కు వస్తే ఒక్క ఓటు మాత్రమే నెహ్రూ వచ్చిందని అయినా దొడ్డిదారిన ప్రధానమంత్రి అయి ఓటు చోరీకి కుర్చీ చోరీకి పాల్పడ్డారని అంతేకాకుండా నెహ్రూ కూతురు ఫిరోజ్ ఖాన్ తో వివాహమైనప్పుడు హిందూ సాంప్రదాయం ప్రకారం భర్త కులం వర్తిస్తుంది కానీ ఇందిరా ప్రియదర్శిని చివర గాంధీ పేరు తగిలించుకొని నామ్ చోరీకి పాల్పడి నేటి ప్రియాంక కొడుకు పేరిట కూడా చివర గాంధీ అని తోక తగిలించుకుని నామ్ చోరీకి పాల్పడ్డారని అన్నారు.అంతేగాకుండా 1968 రాజీవ్ గాంధీని పెళ్లాడిన సోనియా 16 సంవత్సరాల వరకు భారత పౌరసత్వం తీసుకోలేదు కానీ 1980లో జరిగిన ఎన్నికల్లో ఓటర్ లిస్టులో తన పేరు నమోదు చేసుకుని ఓటేసి ఓట్ చోరీకి సోనియా గాంధీ పాల్పడి ఓటు చోరీకి పేటెంట్ హక్కుగా నెహ్రూ కుటుంబం నిలిచిందని అన్నారు.1971లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రాయబరేలి నుండి రాజ్ నారాయణ పై పోటీ చేసి అక్రమ మార్గమున గెలిచిన ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని ఆమెను ఆరేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును కాలరాసి రాత్రికి రాత్రే ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే పార్లమెంటును రద్దుచేసి దేశంలో అత్యవసర పరిస్థితి విధించి కుర్చీ చోరీకి పాల్పడిన నీచమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ చెప్పే సుద్దులు వినే పరిస్థితిలో భారత దేశ ప్రజలు లేరన్న విషయం తెలుసుకొని మసలుకోవాలని సూచించారు. 2004 నుండి దేశవ్యాప్తంగా ప్రతి శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో ఈవీఎంలను మాత్రమే ఉపయోగిస్తున్నారన్న విషయం కాంగ్రెస్ నాయకులు తెలుసుకోవాలని గతంలో ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపరే ముద్దు అనే భావనతో కొంతమంది సుప్రీంకోర్టులో కేసు వేస్తే సుప్రీంకోర్టు కేసును కొట్టి వేసిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులకు తెలుసుకోవాలని అన్నారు.దేశంలో విచ్ఛిన్న రాజకీయాలకు స్వస్తి పలకాలని కాంగ్రెస్ పార్టీకి హితవు పలికారు. సమావేశంలో బిజెపి జిల్లా కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి కార్యాలయ కార్యదర్శి భర్తీ దివాకర్ సీనియర్ నాయకులు కస్తూరి సత్యం తదితరులు పాల్గొన్నారు..

